భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
BHARATIYA JANATA PARTY
Telangana
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

## డా॥ కె. లక్ష్మణ్, MLA, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు

## 24.09.2018 నాడు హైదరాబాద్‌లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడిన అంశాలు

## కాంగ్రెస్‌ది మహా కూటమి కాదు.. అది ఒక విష కూటమి, విచిత్ర కూటమి, విఫల కూటమి

- '60 రోజులు కష్టపడితే మనదే అధికారం' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పగటి కలలు కంటున్నాడు. 60 రోజు కాదుగదా, ఇంకా 60 నెలలు కష్టపడ్డా మీకు అధికారం వచ్చే ప్రసక్తే లేదు. మీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, మీరు అంతా పనిగట్టుకుని అబద్ధాలు చెప్పినా ప్రజలు మిమ్మల్ని తిరస్కరిస్తున్నారు. ఉత్తరాది-దక్షిణాది, తూర్పు-పడమర అనే తేడాలేకుండా ఎక్కడ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌ను ప్రజలు చిత్తుగా ఓడిస్తున్నారు. దేశమంతా మిమ్మల్ని తిరస్కరించినప్పుడు తెలంగాణ వాళ్లు ఎందుకు మిమ్మల్ని నెత్తిన పెట్టుకుంటారు? మీ 70 ఏళ్ల పాపాలు, దోపిడీలు ఇంకా ప్రజలు మరచిపోలేదు.

- 21 సీట్లతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కి ప్రతిపక్ష హోదా ఇస్తే, ఆ పాత్ర పోషించడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైంది. టిఆర్ఎస్‌తో కుమ్మక్కు రాజకీయాలు నడిపింది. తమ అవినీతిని కాపాడుకోవడానికి టిఆర్ఎస్‌తో రాజీ పడింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు గులాబీ కండువాలు కప్పుకుని ప్రజా తీర్పుకు ద్రోహం చేశారు. ప్రతిపక్ష హోదాలో విఫలమైన వాళ్లు, గతంలో అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి పాల్పడిన వాళ్లను, ప్రజలు నమ్మరని ఉత్తమ్ కుమార్ రెడ్డి చిలుకపలుకు కట్టిపెట్టాలి.

- వాస్తవానికి టిఆర్ఎస్‌ను ఓడించడానికి కావాల్సిన బలంగానీ, అజెండాగానీ, ప్రజా మద్దతు, నాయకత్వం కాంగ్రెస్ దగ్గర లేవు. ఒకవేళ సొంతబలం ఉంటే బలహీనమైన మిగతా పార్టీలతో జతగట్టడానికి కాంగ్రెస్ నాయకులు ఎందుకు పరుగులు తీస్తున్నారు?

- కాంగ్రెస్‌ది మహా కూటమికాదు. అది ఒక విష కూటమి, విచిత్ర కూటమి, విఫల కూటమి.

- కోదండరాం అజెండాను కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయదు.

- చంద్రబాబు ఇంటరెస్ట్ ఆంధ్రప్రదేశ్ తప్ప, తెలంగాణ కాదు. తెలంగాణ విడిచి పారిపోయిన చంద్రబాబును తెలంగాణ ప్రజలు నమ్మరు. తెలంగాణకు ఇంటరెస్ట్ ఉన్న అంశాలలో చంద్రబాబు బ్రేక్స్ వేస్తున్నాడు. అలాంటి చంద్రబాబు ఉన్న మహా కూటమితో అంటకాగితే కోదండరామ్‌కు కూడా బ్రేక్ పడుతోంది. కోదండరామ్‌కు ఉన్న తెలంగాణ ట్యాగ్‌లైన్ కూడా తొలగిపోతుంది. కోదండరాం విలువ పోతుంది. దీనివల్ల అంతిమంగా టిఆర్ఎస్‌కే లాభం జరుగుతుంది.

- హరీష్‌రావు వ్యాఖ్యలు ఉద్వేగంతో కూడుకున్నాయి అని అంటున్నాడు. ఉద్వేగ్వంతోనా, ఉద్రేకంతోనా, ఉద్దేశ పూర్వకంగానా అనేది తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోలేని అమయాకులు కాదు. భవిష్యత్‌లో టిఆర్ఎస్ ముక్కలుగా నిలువునా చీలిపోవడం ఖాయం.

- టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ అజెండాను అమలు చేయలేదు అనే అంశాన్ని ప్రజల్లోకి చొచ్చుకపోయింది. అంతేకాకుండా తమ కుటుంబ భవిష్యత్తు తప్పితే, ప్రజల భవిష్యత్తు కోసం పనిచేసే పార్టీ కాదు అని తేలిపోయింది. ఇక టిఆర్ఎస్‌ను బ్రహ్మ దేవుడు కూడా కాపాడలేదు.

- కెటిఆర్ తన స్థాయికి తగ్గట్లుగా మాట్లాడితే బాగుంటుంది.

భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
BHARATIYA JANATA PARTY
Telangana
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**



- దేశంలో అనేక ప్రజా పోరాటాలతో, అనేక త్యాగాలతో డా।। శ్యామప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పాయి, ఎల్.కె. అద్వానీ, నరేంద్ర మోదీ వంటి ఉన్నతమైన నాయకుల నాయకత్వంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా దేశంలో ఒక వేదికను ఏర్పాటు చేసిన బిజెపిని 'బడా జూటా పార్టీ' అని తన అజ్ఞానాన్ని ప్రదర్శించాడు.

- జూటా మాటలు చెప్పింది మేమా లేక మీరా? దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి జూటా మాట చెప్పింది ఎవరు? ప్రభుత్వ ఉద్యోగాల్లో లక్ష ఖాళీలను నిపుతామని జూటా మాట చెప్పింది ఎవరు? పేదేలకు రెండు పడకల ఇళ్లు ఇస్తామని చెప్పి జూటా మాట చెప్పింది ఎవరు? దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని జూటా మాట చెప్పింది ఎవరు? కాబట్టి ఎవరిది జూటా పార్టీనో ఒకసారి కెటిఆర్ ఆత్మవిమర్శ చేసుకుంటే మంచిది.

- తెలంగాణ భవిష్యత్తు తీర్చిదిద్దే ఎన్నికలు, ఒక కుటుంబ భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలు కావు.

- టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌కు ఓటేస్తే, పెంక మీద నుండి పొయ్యిలో పడ్డట్లే.

- అందుకే మార్పు కావాలి. ఆ మార్పుకోసం – బిజెపి; 'ఈసారి బిజెపి'.

- ఆయుష్మాన్ భారత్‌లో భాగస్వామ్యం కాకపోవడం తెలంగాణ ప్రజలకు ద్రోహం చేయడమే.

**కార్యాలయ కార్యదర్శి**